
# A

# అడల్ట్స్ ఓన్లీ కథ!

# ఆహా!

''ఎవరూ... ఎవరది? నా శరీర వీణను లయబద్ధంగా శృతిచేసే వారెవరూ... నా హృదయ తంత్రిపై చుంబనరాగం ఆలపించేదెవరూ? నా నాభిక్షేత్రాన్ని అయస్కాంత క్షేత్రంగా మార్చినదెవరూ? నా నడుం ఒంపును చిరుమజిలీగా మార్చినదెవరూ? నా పెదాల ఫలాలను దంతక్షతాలతో ఆరగించినదెవరూ? ఇన్ని చేసి, మత్తుతో గాలం వేసి, కౌగిలితో నా తలపుల తలుపులను బిగించి, దేహస్పర్శతో నాలో అగ్నిని రగిల్చి, ఈ వెన్నెల వేళ, విరహజ్వాలను తట్టిలేపి, అనుభవాల స్వాంతనతో, అనుభూతులు మిగిల్చి, నా మేనిపై విశ్రమించినదెవరూ?



ఇంకెవరూ? నా నెచ్చెలుడే. నా ప్రియవల్లభుడే. స్పర్శామాత్రపు అనుభవంతో మనసెరిగిన అనుభూతిని హృదయక్రాంతం చేసుకోగల నా మనోవల్లభుడే... నిజ్జం!''

★ ★ ★

జనవరి 31.

నల్లటి తారురోడ్డు వెన్నెల రాదారిలా వుంది.

రోడ్డుకు ఇరువైపులా వున్న చెట్లు తమను స్వాగతిస్తున్నట్టు వున్నాయి.

కారుకన్నా వేగంగా కదిలే చలి వాళ్లని చుట్టుముడుతోంది.

డ్రైవింగ్ సీట్లో వల్లభ్, అతని పక్కనే లాలస.

అతను ఏకాగ్రతగా డ్రైవింగ్ చేస్తున్నాడు.

ఆమె అతని ఎడం భుజం మీద తలవాల్చి కళ్లు మూసుకుంది.

అతను తన ఎడమ చేతిని ఆమె వీపు మీదుగా పోనిచ్చి నడుంని పట్టుకున్నాడు.

చిన్నపాటి ఫైర్ ప్లేస్ ఆమె నడుం ఒంపులో వుందేమోనన్న ఆలోచన కలిగింది. ఆమె మెడలో పచ్చటి పసుపుతాడు.

అతని చేతివేళ్లు ఆమె నడుం ఒంపుని సుతారంగా శృతి మీటుతూంటే, ఆమె అప్రయత్నంగా... కాదు, కాదు, ప్రయత్నపూర్వకంగానే అతనికి దగ్గరగా జరిగే ప్రయత్నం చేసింది.

అతని కుడికాలు యాక్సిలేటర్ని తొక్కిపెట్టింది. వింటి నుంచి సంధించిన బాణంలా కారు దూసుకెళుతోంది. అరవై... ఎనభై... వంద...

''అమ్మో... భయం వేస్తోంది'' అందామె అతనికి దగ్గరగా జరిగి.

''నాకేమో ఆత్రం.. నీకేమో భయం'' అన్నాడు ఆమె మాటలకు రిటార్ట్ అన్నట్టుగా.

ముచ్చర్ల రజనీశకుంతల

''ఆత్రమా? ఎందుకట'' ఆమె అడిగింది, అతని ద్వారా మరోసారి చెప్పించుకోవాలని.

''వేసవిలో పెళ్లయినా, ఇంకా శోభనం జరగనందుకు... ఆ శోభనం ఈవేళ జరుగుతున్నందుకు''

అతను రెండు వాక్యాల్లో సమాధానం చెప్పే ప్రయత్నం చేసేడు.

''ఎందుకో అంత ఆలస్యం'' ఆమె తెలిసే అడిగింది.

''ఎందుకంటే... మా ఆవిడ తొలి కోరిక.. వెన్నెల కురిసే వేళ, పచ్చిక బయళ్ల మధ్య, పచ్చగడ్డి

పాన్పుపై, నూతన సంవత్సరాన్ని ఆహ్వానించే వేళ... మనం కొత్త జీవితాన్ని ఆహ్వానిస్తూ, ఒక్కటవ్వాలన్న కోరిక'' అతను చెప్పాడు.

''మీ భార్య అంటే మీకంత ప్రేమా?'' ఆమె ముద్దుగా అడిగింది.

''ఎంత ప్రేమో చెప్పనా?'' అతను ఆమె శంఖం లాంటి సన్నటి మెడమీద ముద్దు పెడుతూ- ''ఇంత... ఇంత ప్రేమ'' అన్నాడు.

ఆమె తన తలను వెనక్కి వాల్చింది మరోసారి అతని చుంబన స్పర్శను ఆహ్వానిస్తూ.

తెల్లటి ఆమె కంఠం అతనికి మత్తెక్కించి, ఒక్క క్షణం కారును స్లో చేస్తూ, తన పెదవులను కంఠం మీదకి ఆన్చి, ఆ తర్వాత మరికాస్త కిందికి జారాడు.

ఒక్క క్షణం చలి వెచ్చబడ్డట్టు అనిపించింది. ఆ స్పర్శను అనుభూతిస్తూ వుంది.

ఎదురుగా లారీ హారన్.

వల్లభ్ తేరుకుని, కారును సైడుకు టర్న్ చేసాడు.

క్షణాల్లో పెద్ద ప్రమాదం తప్పిందన్న రిలాక్సింగ్ ఫీలింగ్.

టైం చూసుకున్నాడు వల్లభ్.

పదకొండు...

'ఇంకో గంటలోగా తాము లిసురోకి చేరుకోవాలి' తనలో తనే అనుకున్నాడు.

★ ★ ★

వల్లభ్, లాలసల పెళ్లయి ఏడు నెలలు అయింది.

పెళ్లయిన రోజే శోభనం ఏర్పాటు చేసారు. కానీ లాలస ఆరోజు శోభనం వద్దన్నది.

ఆరోజు...

అతని కళ్ల ముందు కదలాడింది...

★ ★ ★

శోభనం గదిలోకి వచ్చేడు వల్లభ్.

లాలస తెల్లచీరలో దేవకన్యలా మెరిసిపోతోంది.

ఆమె మేనిఛాయ ముందు ఫ్లోరోసెంట్ బల్బు వెలవెలబోతోంది. నాజూకైన చేతివేళ్లు, తెల్లటి పాదాలు, పాదాల మీద మెరిసిపోయే గోరింట... వెండి పట్టీలు, మెడలో పచ్చటి పసుపుతాడు...

అతని శరీరంలో కోర్కెల కొలిమి రాజుకోసాగింది.

లాలస నిలబడే వుంది. అతని దృష్టి ఆమె చీరకి, బ్లౌజుకీ మధ్య వున్న మధ్యప్రదేశ్‌పై పడింది. తన చేతిని నడుం మీద వేసాడు.


★ ★ ★

''మిమ్మల్ని వల్లభ్ అని పిలవొచ్చా?'' తొలి సమాగం ఇంకా మొదలవక ముందే, కోయిల కంఠాన్ని అరువడిగి, మార్దవాన్ని తోడు తెచ్చుకుని అడిగింది లాలస.

మొదటి రాత్రి ఆమె చనువు అతనికి నచ్చింది.

''పిలువు... అలా పిలిస్తేనే బావుంటుంది నాకు'' చెప్పాడు తన చేతిని ఆమె పలుచటి పొట్ట పైకి పోనిచ్చి.

''మిమ్మల్నో కోరిక కోరొచ్చా?'' అడిగింది మళ్లీ లాలస.



## సెలీనా ఊపు

**జనాషీన్ చిత్రం ఫిరోజ్‌ఖాన్‌కి ఉత్సాహాన్ని, నటి సెలీనా జైట్లీకి కొత్త జీవితాన్ని ఇవ్వగలదని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. ఈ చిత్రం ప్రివ్యూ సందర్భంగా కొడుకు ఫర్దీన్‌ఖాన్, సెలీనా జైట్లీతో కలిసి హాజరైన ఫిరోజ్‌లో నూతనోత్తేజం కన్పించింది. హీరోయిన్ సెలీనా అయితే ఎంతో బిజీగా కన్పించిందిట. జోహెన్నెస్‌బర్గ్‌లో ఐఐఎఫ్ఏ అవార్డుల ప్రివ్యూలో చోటుచేసుకున్న ఈ చిత్రం ఫిరోజ్‌కి ఆనందాన్ని, నటి సెలీనాకి మంచి బ్రేక్ నిస్తుందని ఆశాభావంతో ఉన్నారంతా.**

''కోరొచ్చు. నీ కోరిక తీర్చడం నాకూ ఇష్టమే'' అన్నాడు తన చేతి వేళ్లకు ఎక్స్‌టెన్షన్ ఇస్తూ, ఆమె బ్లౌజ్ హుక్కులపైకి పోనిస్తూ.

''ఈరోజు, ఈ శోభనం వాయిదా వేయరూ...'' అతని మొహంలో రియాక్షన్ చూస్తూ అడిగింది.

ఒక్క క్షణం అతనిలో ఏ భావమూ లేదు. చటుక్కున ఆమె ఒంటి నుంచి చేతులు తీసివేసాడు.

ఆమె కళ్లలోకి చూస్తూ- ''నేను... నేనంటే నీకిష్టం లేదా?'' అపనమ్మకంగా అడిగాడు.

''అయ్యయ్యో... మీరంటే నాకు బోల్డు ఇష్టం. ఎంతిష్టం అంటే...'' ఆగి అతని చొక్కా గుండీ విప్పి అతని గుండెల మీద బలంగా ముద్దు పెట్టి ''ఇంతిష్టం'' అంది. ఆ క్షణం ఆమె కళ్లు తడిబారడం అతను గమనించలేకపోలేదు.

''మరి...?''

''నాకో కోరిక. ఆ కోరిక చెబితే మీరు నవ్వొచ్చు. కానీ మీకు చెప్పకుండా వుండలేను. మంచు కురిసే చలికాలంలో, జలపాతం దగ్గర, పచ్చికబయళ్లలో, పచ్చగడ్డి పాన్పుపై, నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ, ఒక్కటవ్వాలని..'' ఆమె

## నమిత కలివిడితనం

**అందం, మంచి ఒడ్డూ పొడవూ ఉన్న నమిత టాలీవుడ్ నిర్మాతల దృష్టిని ఆకర్షించినా, ప్రేక్షకుల ఆదరణని చూరగొనలేకపోయింది. సొంతం, జెమిని చిత్రాలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నా అవి అంతగా ఆమెని సంతృప్తి పరచలేకపోయాయి. ఈమధ్య పుట్టిన రోజు జరుపుకున్న నమిత ఫ్రెండ్స్‌తో చాలా జాలీగా గడిపింది. ఈ సందర్భంగా జరిగిన డాన్స్ ప్రోగ్రాంలో తన మిత్రులందరితో కలిసి ఆడిపాడింది. పుట్టినరోజు సందర్భంగా ఉత్తచేతులతో రావడమేమిటని సరదాగా ప్రశ్నించి అందర్నీ విస్తుపోయేటట్లు చేసింది. ఆమెలోని కలివిడితనాన్ని అందరూ స్వయంగా చూసి ఔరా అనుకున్నారట.**

చెప్పడం ఆపింది.

అతను ఆమె వైపు విభ్రమంగా చూసేడు.

''పెళ్లంటే మూడు ముళ్లు, ఏడు అడుగులు, నాలుగ్గోడల మధ్య శోభనం... ఆ తర్వాత పిల్లలు... రొటీన్‌గా కాపురం...'' అదీ అతని అభిప్రాయం.

కానీ లాలస ఆలోచనా విధానం, ఆమె తన అభిప్రాయాన్ని వెల్లడించిన తీరు... నాలుగ్గోడల మధ్య రెండు శరీరాల రాపిడిలో, కేవలం ఒక తంతు కాదని ఆమె వెలిబుచ్చిన తీరు... అతడ్ని ముగ్ధుడ్ని చేసింది.

''లాలస... ఐ లవ్యూ...మన కలయికని ఓ గొప్ప అనుభూతిగా ఎలా మిగుల్చుకోవాలో చెప్పావు. థాంక్స్...'' అన్నాడు వల్లభ్ మన స్ఫూర్తిగా.

★ ★ ★

ఆ తర్వాత వాళ్లు రోజూ ఒకే గదిలో ఒకే మంచం మీద ఒక్కటిగా కలసి పడుకున్నా, మనసులే తప్ప శరీరాలు ఒక్కటవ్వలేదు.

తొలి రాత్రి అనుభవాన్ని పదిలంగా దాచుకోవడం కోసం... వాళ్లు ఎదురుచూడసాగారు.

★ ★ ★

లిసురో జలపాతం ముందు కారు ఆగింది. ఓ వైపు జలపాతం హోరు.. అక్కడ ప్రవేశం నిషిద్ధం... తన ఇన్‌ఫ్లూయెన్స్‌తో అక్కడికి చేరాడు.

చిత్రకారుడు తన కుంచెతో సృజించిన అద్భుత చిత్రంలా వుంది. ఆ చిత్రానికి ప్రకృతి ప్రాణం పోసినట్టుగా వుంది. ఓ వైపు పచ్చిక బయళ్లు... అక్కడున్న చెట్లు పువ్వులను రాల్చి, పాన్పుగా చేసినట్లుంది.

ప్రకృతి వెన్నెల మీటను నొక్కినట్టు వెన్నెల వెలిగిపోతోంది.

★ ★ ★

పదకొండూ నలభై. మనసు గడియ తీసి బిడియం బయటకు వెళ్లింది. సంకోచాల సంకెళ్లు తెగిపోయి, ఒంటిమీది ఆచ్ఛాదనలు నేలపైకి దొర్లిపోయాయి.

అతను పురుషుడు, ఆమె ప్రకృతి.



పాల సముద్రంలో నుంచి ముంచి తీసినట్టు, వెన్నెలను కరిగించి ఆమెను పోతపోసినట్టు, పాలరాతి శిల్పం ప్రాణం పోసుకున్నట్టు, ఆమె పచ్చగడ్డి మీద రాలిపడిన పువ్వులనే పాన్పుగా భావించి పడుకుండిపోయింది.

అతనామెను పాన్పుగా చేసుకున్నాడు.

★ ★ ★

ఆమె మెడ వంపు మీద తొలి ఉచ్ఛ్వాసం.. ఉద్వేగమైంది.

ఆమె నడుం వంపు మీద మలి ఉచ్ఛ్వాసం.. ఉద్విగ్నభరితమైంది.

ఆమె హృదయభాగమ్మీద ఓ నిశ్వాసం... గమకమైంది.

ఆమె నాభి భాగమ్మీద మరో నిశ్వాసం... తమకమైంది.

వాళ్లిద్దరి మధ్యా తొలి కలయికకు ఆ లిసురో జలపాతం వేదికైంది. వెన్నెల సంతకమైంది. వేడి నిట్టూర్పులు కోరికలను రాజేసే చలిమంటలయ్యాయి.

కురిసే మంచు, రాలిపడే పూలు, ఎగిసిపడే జలపాతం, ఉరకలేసే వయసు ముచ్చటపడుతున్నాయి వాళ్లని చూస్తూ.

ఆమె చేతిగోళ్లు అతని వీపులో దిగబడి నఖక్షతాలను సృష్టించి, గోరింటను గుర్తు చేసింది.

సరిగ్గా అర్ధరాత్రి పన్నెండు...

నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతోంది ధాత్రి.

ఆ ధాత్రే తనని పాన్పుగా చేసుకున్న ఆ జంటని చూసి మురిసిపోతోంది.

★ ★ ★

మంచు కురిసే వేళ...

వెన్నెల కిరణాలు ఆమె అనాచ్ఛాదిత శరీరంపై పడి, మెరిసి మురిసిపోతున్నాయి. వెన్నెల కాంతిని తన మేని ఛాయగా మార్చుకున్న ఆమెను మంచు బిందువులు పలకరిస్తోంటే, అతనామె గుండె సవ్వడిని పెదవుల ద్వారా వినే ప్రయత్నం చేస్తున్నాడు.

కొత్త సంవత్సరానికి ఆహ్వానం...

తొలి కలయిక... ఒక కొత్త అనుభవం...

ఒక కొత్త అనుభూతి...

ఆహా!

☆